
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
మంగళవారం 03 డిసెంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm

# హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు




### పురపాలక శాఖ ఉత్తర్వులు

హైదరాబాద్: హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ పుర పాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# టాప్ 5 నగరాల్లో హైదరాబాద్




### మంత్రి శ్రీధర్ బాబు

### బిల్డ్ నౌ యాప్ అందుబాటులోకి ..

హైదరాబాద్: రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఇప్పటికే హైద రాబాద్ అగ్రగామిగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రపంచంలో టాప్ 5 నగరల్లో హైదరాబాద్ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. బిల్డ్ నౌ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నామన్నారు. ఎంఎస్సీ కంపెనీలు హైదరాబాద్కు వస్తున్నాయన్నారు. గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు కూడా హైదరాబాద్కు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. నగరాభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని వెల్లడించారు.

# వరంగల్ లో వ్యక్తి దారుణ హత్య

వరంగల్ : ఒక విశ్రాంత ఉద్యోగి దారుణ హత్య కలకలం రేపింది. ఈ సంఘటన పట్టణంలోని రంగంపేటలో జరిగింది. కాళ్లు, చేతులు కట్టేసి దుండగులు హత్య చేశారు. హత్య చేసి మృతదేహం కారులో దుండగులు వదిలేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏసీబీ నందిరాం నాయక్ నేతృత్వంలో ముమ్మర విచారణ చేప డుతున్నారు. సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. క్లూస్ టీం వివారాలు సేకరిస్తున్నారు. మృతుడు విశ్రాంత బ్యాంకు ఉద్యోగి రాజమోహన్ గా గుర్తించారు. దర్యాప్తులో హత్యకు గల కారణాలు తెలుస్తాయన్నారు.





లక్ష తప్పుడు కేసులు పెట్టించినా

# ప్రజల పక్షాన ప్రశ్నిస్తా

### ప్రజాకోర్టులో ప్రజాతీర్పుతో నీకు శిక్ష పడేవరకు ఆగను

### సీఎంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండి పడ్డారు. రేవంత్ రెడ్డి అడుగ డుగునా నువ్వు చేస్తున్న అన్యా యాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వ రూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తు న్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తు న్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమ ర్శించారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు




# రాష్ట్రం అన్ని విధాలా ధ్వంసం

### 'మంత్రులు జూపల్లి, పొన్నం కార్యక్రమానికి విచ్చేసిన కోదండరాం

హైదరాబాద్ : పదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలా ధ్వంసం చేసిన బీఆర్ఎస్ నేతలు ఇవాళ ప్రజాపాలనను విమర్శి స్తున్నారని మంత్రులు మండిపడ్డారు. హైదారాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న తెలంగాణ యూత్ డే సదస్సుకు ముఖ్య అతిథులుగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ కోదండరాం హాజ రయ్యారు. గత సర్కార్ విద్య, యువత విషయంలో నిర్లక్ష్యం వహించిందని మంత్రి జూపల్లి విమర్శించారు. గొప్ప ఆస్పత్రులు కట్టడం కాదు ఆస్పత్రులు అవసరం లేని పరిస్థితి తేవాలని వ్యాఖ్యానించారు. ఉద్యమంలో కేసు లపాలై ఇబ్బంది పడుతున్న వారికి, అమరుల కుటుంబాలకు 250 గజాల స్థలం ఇప్పించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పదేళ్లలో ఏమీ చేయకుండా...తమని విమర్శిస్తు న్నారని ధ్వజమెత్తారు

# బిల్లుల కోసం ఎస్ఎంసీ చైర్మన్ల ధర్నా



మెదక్ డిసెంబర్ 03 (ప్రజా స్వరం) : మన ఊరు మన బడి పథకం కింద చేసిన పనులకు ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదని మెదక్ పట్టణ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఎస్ఎంసి చైర్మన్లు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులకు నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ కు ఎన్ని సార్లు కలిసి వినతి పత్రాలు అందజేసిన ఇప్పటికీ ఎలాంటి స్పందన లేదని అన్నారు. ముఖ్యమంత్రి ఈ విషయాన్ని గుర్తించి మా ఆవేదన ను అర్థం చేసుకుకోవాలని కోరారు. వెంటనే నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు అరగంట పాటు రోడ్డుపైనే నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎంఈఓ తర్వాత వారు ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నీలకంట మాట్లాడుతూ ఈ విషయాన్ని డీఈవో తో మాట్లాడమని కలెక్టర్ దృష్టికి తీసు కువెళ్లామని, ఈ సమస్యను త్వరలోనే పరిష్కరించడం ఉన్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎంసి చైర్మన్లు దుర్గ సాయిలు, లక్ష్మణ్, దశరథం, శంకర్, కృష్ణ, శ్రీనివాస్, భూపాల్ ఉన్నారు



# బెనిఫిట్ షోకు ఒక కుటుంబానికి రూ.8 వేలు ఖర్చు కదా?


### మైత్రీ మూవీ మేకర్స్ తరపు న్యాయవాదిని అడిగిన కోర్టు

### పుష్ప 2 ధరల పెంపుపై పిటిషన్

### కౌంటరు దాఖలుకు సమయం కోరిన లాయర్

### 17వ తేదీకి వాయిదా

హైదరాబాద్: 'పుష్ప2' టికెట్ల ధరల పెంపుపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. మంగ ళవారం విచారణ జరిగింది. బెనిఫిట్ షో పేరుతో ఒక్కో టికెట్‌కు అదనంగా రూ.800 వసూలు చేస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. మొదటి 15రోజులు సైతం అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. భారీ బడ్జెట్‌తో సినిమా చిత్రీక రించడంతో టికెట్ ధరలు పెంచాల్సి వచ్చిందని మైత్రీ మూవీ మేకర్స్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. 'ప్రభుత్వమే టికెట్ రేట్లు పెంచడానికి అనుమతించి కదా' అని పిటిషనర్ తరపు న్యాయవాదిని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నించారు. అయితే, టికెట్ రేట్ల పెంపు వల్ల అభిమానులపై భారం పడుతోందని.. పైగా, అర్ధరాత్రి ఒంటి గంటకు, తెల్లవారుజామున నాలుగు గంటలకు షోలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పిటి షనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పెంచిన రేట్ల ద్వారా వచ్చిన ఆదాయం ఛారిటీ, సీఎం, పీఎం సహాయ నిధి ఖాతాల్లోకి వెళ్లడం లేదని నిర్మాత లబ్ధి పొందుతున్నారన్నారు. 'టికెట్ ధరలతో పోలిస్తే థియేటర్లలో పాప్‌కార్న్, మంచి నీళ్ల బాటిళ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారు కదా' అని న్యాయమూర్తి ప్రశ్నించారు. బెనిఫిట్ షోకు ఒక వ్యక్తి 10మంది కుటుంబ




సభ్యులతో కలిసి వెళ్తే రూ.8వేలు అవుతుంది కదా అని అడిగారు. దీనికి నిర్మాత తరపు న్యాయవాది స్పందిస్తూ బెనిఫిట్ షో కేవలం హీరో అభిమాన సంఘాలకు మాత్రమేనని, అందుకే రేట్లు పెంచినట్లు కోర్టుకు తెలిపారు. కౌంటర్ దాఖలు చేయడానికి నిర్మాత తరపు న్యాయవాది సమయం కోరగా, తదుపరి విచారణను డిసెంబరు 17వ తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు. దీంతో చిత్ర నిర్మాణ సంస్థ నిర్దేశించిన విధంగానే టికెట్ల ధరలు కొనసాగనున్నాయి.

# 'మహా' సీఎంగా ఫడణవీస్?

### ఏక్‌నాథ్ షిండేకు డిప్యూటీ..

ముంబయి: దేవేంద్ర ఫడణవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం అధిరోహించనున్నారు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఉప ముఖ్యమంత్రి పదవిని తీసు కోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 5న మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరగనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఈసారి కూడా ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉంటారని, శిందేతో పాటు ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా ఆ రోజున ఉప ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేయ నున్నారని తెలిపాయి. బుధవారం భాజపా శాసనస భాపక్ష నేతల సమావేశం జర గనుంది. ఇందులో కొత్త సీఎంను ఎమ్మెల్యేలు ఎన్నుకో నున్నారు.

# సైన్యం చేతికి నాగాస్త్రం-1

న్యూఢిల్లీ : భారత అమ్ముల పొదిలోకి సరికొత్త అస్త్రం చేరింది. ఆత్మాహుతి డ్రోన్ గా పిలిచే నాగాస్త్ర-1 సైన్యానికి అందుబాటులోకి వచ్చింది. రాత్రివేళల్లో కూడా కచ్చితమైనే దాడులు జరిపే 480 నాగాస్త్ర-1 లోటరింగ్ ఆయుధాలు భారత సైన్యంలోకి చేరాయి. స్వదేశీ పరిజ్ఞానంతో నాగాపూర్ కు చెందిన సోలార్ ఇండస్ట్రీస్ వీటిని భారత్ సైన్యానికి అందజేసింది. జీపీఎస్ ఆధారంగా పని చేసే నాగాస్త్ర-1 డ్రోన్లు కచ్చితత్వంతో దాడి చేయగలవు.

